# ఉద్యోగ నియామకాలు : పోటీ పరీక్ష విధానం, సిలబస్

## గ్రూప్ – II సర్వీసులు - పరీక్ష విధానం

| పేపర్ | సబ్జెక్ట్ | ప్రశ్నలు (మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు) | కాల వ్యవధి (గంటలలో) | గరిష్ట మార్కులు |
|---|---|---|---|---|
| *పార్ట్ – ఎ* | *వ్రాత పరీక్ష (ఆబ్జెక్టివ్ టైప్ ప్రశ్న లు)* | | | |
| **పేపర్ – I** | జనరల్ స్టడీస్ – సాధారణ సామర్థ్యాలు | 150 | 2 ½ | 150 |
| **పేపర్ – II** | చరిత్ర, రాజకీయ వ్యవస్థ, సమాజం<br>i. భారత దేశపు, తెలంగాణ ప్రాంతపు సాంఘిక-సాంస్కృతిక చరిత్ర.<br>ii. భారత రాజ్యాంగం, రాజకీయాలపై సమగ్ర అవలోకన<br>iii. సాంఘిక నిర్మితి, అంశాలు, ప్రభుత్వ విధానాలు | 150<br>(3 x 50) | 2 ½ | 150 |
| **పేపర్ – III** | ఆర్థిక వ్యవస్థ – అభివృద్ధి<br>i. భారత ఆర్థిక వ్యవస్థ : అంశాలు, సవాళ్ళు<br>ii. తెలంగాణ ఆర్థిక వ్యవస్థ – అభివృద్ధి<br>iii. అభివృద్ధి, మార్పులు తదితర అంశాలు | 150<br>(3 x 50) | 2 ½ | 150 |
| **పేపర్ – IV** | తెలంగాణ ఉద్యమం – రాష్ట్ర అవతరణ<br>i. తెలంగాణ భావన (1948-1970)<br>ii. సమీకరణ దశ (1971-1990)<br>iii. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు దిశగా ప్రయత్నాల దశ (1991-2014) | 150<br>(3 x 50) | 2 ½ | 150 |
| *పార్ట్ – బి* | *మౌఖిక పరీక్ష – ఇంటర్వ్యూ* | | | **75** |
| | **మొత్తం మార్కులు** | | | **675** |

# సిలబస్

## గ్రూప్-II సర్వీసులు

## పేపర్ – I : జనరల్ స్టడీస్ – సాధారణ సామర్థ్యాలు

1. వర్తమాన వ్యవహారాలు - ప్రాంతీయ, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలు
2. అంతర్జాతీయ సంబంధాలు – సంఘటనలు
3. జనరల్ సైన్స్ : శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారతదేశ విజయాలు
4. పర్యావరణ అంశాలు : విపత్తు నిర్వహణ – నివారణ, ఉపశమన వ్యూహాలు
5. ప్రపంచ భౌగోళిక స్థితి, భాతదేశ భౌగోళిక స్థితి, తెలంగాణ రాష్ట్ర భౌగోళిక స్థితి.
6. భారతదేశ చరిత్ర – సాంస్కృతిక వారసత్వం.
7. తెలంగాణ సమాజం, సంస్కృతి, వారసత్వం, కళలు, సాహిత్యం.
8. తెలంగాణ రాష్ట్ర విధానాలు.
9. సాంఘిక మినహింపు, హక్కుల అంశాలు, సమ్మిళిత విధానాలు.
10. లాజికల్ రీజనింగ్, విశ్లేషణ సామర్థ్యం, దత్తాంశ అర్థవివరణ
11. ప్రాథమిక ఆంగ్ల భాష పరిజ్ఞానం (10 వ తరగతి స్థాయి)

## పేపర్ – II – చరిత్ర, రాజకీయ వ్యవస్థ, సమాజం

*I. భారతదేశపు, తెలంగాణ ప్రాంతపు సాంఘిక-సాంస్కృతిక చరిత్ర :*

1. సింధు నాగరికత ప్రధాన లక్షణాలు : సమాజం, సంస్కృతి – తొలిదశ, మలిదశ వైదిక నాగరికతలు : క్రీస్తు పూర్వం ఆరో శతాబ్దంలో మత ఉద్యమాలు – జైనవాదం, బౌద్ధవాదం : మౌర్యులు, గుప్తులు, పల్లవులు, చోళులు సాంఘిక-సాంస్కృతిక ఔన్నత్య తోడ్పాటు, కళలు వాస్తు విజ్ఞానం హర్షుడు రాజపుట్ యుగం.
2. ముస్లిం పాలన ఆరంభం – ఢిల్లీ సుల్తానేట్ స్థాపన – సుల్తానేట్ లోని సామాజిక, సాంస్కృతిక పరిస్థితులు – సూఫీ ఉద్యమం, భక్తి ఉద్యమం; మొగల ల పాలన – సామాజిక, సాంస్కృతిక పరిస్థితులు, భాషా సాహిత్యాలు, కళలు, వాస్తు విజ్ఞానం; మరాఠీ ల ఆవిర్భావం – సాంస్కృతిక వైభవానికి తోడ్పాటు; బహమనీలు, విజయనగర సామ్రాజ్యాల్లో దక్కన్ లో సామాజిక- సాంస్కృతిక పరిస్థితులు, కళలు – వాస్తు విజ్ఞానం.
3. యూరోపియన్ల ఆగమనం : బ్రిటిష్ పాలన అవతరణ – విస్తరణ; సామాజిక, సాంస్కృతిక విధానాలు – కార్న్ వాలిస్, వెల్లస్లీ, విలియంబెంటింగ్, డల్హౌసీ తదితరుల విధానాలు 19 వ శతాబ్దంలో పుట్టిన సామాజిక,

మత సంస్కరణ ఉద్యమాలు, భారతదేశంలో సామాజిక నిరసన ఉద్యమాలు, జ్యోతిబా, సావిత్రి బాయ్ ఫూల్, అయ్యంకళి, నారాయణ గురు, పెరియార్ రామస్వామినాయాకర్, గాంధీ, అంబేద్కర్ తదితరులు.

4. ప్రాచీన తెలంగాణ లో సామాజిక సాంస్కృతిక పరిస్థితులు – శాతవాహనులు, ఇక్ష్వాకులు, విష్ణు కుండినులు, ముదిగొండ – వేములవాడ చాళుక్యులు, మతం, భాష సాహిత్యం, కళలు – వాస్తు విజ్ఞానం, మధ్యయుగాల తెలంగాణ – కాకతీయులు, రాచకొండ – దేవరకొండ వెలమలు, కుతుబ్ షాహీ, సమాజ ఔన్నత్యంలో తోడ్పాటు, సామాజిక – సాంస్కృతిక పరిణామాలు, సమ్మిళిత సంస్కృతి అవతరణ, జాతరలు, పండుగలు, మొహర్రం, ఉర్సు, జాతరలు తదితరాలు.

5. అసఫ్ జాహీ వంశస్థాపన : నిజాం ఉల్ ముక్క నుండి మీర్ ఉస్మాన్ ఆలీఖాన్ వరకు, సాలార్ జంగ్ సంస్కరణలు – సామాజిక వ్యవస్థ – సాంఘిక పరిస్థితులు – జాగీర్దారులు, జమీందారులు, దేశ్ ముఖ్ లు, దొరలూ – వెట్టి చాకిరే, భాగ్ ల వ్యవస్థ, మహిళలు స్థానం; తెలంగాణ లో సామాజిక సాంస్కృతిక ఉద్యమాలు ఆర్య సమాజ్, ఆంధ్రమహా సభ, ఆంధ్రమహిళా సభ, ఆది హిందూ ఉద్యమాలు, అక్షరాస్యత – లైబ్రరీ ఉద్యమాలు, గిరిజన – రైతు తిరుగుబాటులు, రాంజీగోండ్, కొమరం భీం ; తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం – పోలీసు చర్య – నిజాం పాలన సమాప్తి.

*II. భారత రాజ్యాంగం – రాజకీయాలపై అవగాహన :*

1. భారత రాజ్యాంగ పరిణామక్రమం – స్వభావం, ముఖ్య లక్షణాలు – ప్రవేశిక
2. ప్రాధమిక హక్కులు – ఆదేశిక సూత్రాలు – ప్రాధమిక విధులు.
3. భారత సమాఖ్య వ్యవస్థ విశిష్ట లక్షణాలు – కేంద్రానికి, రాష్ట్రాలకు మధ్య శాసన సంబంధ, పరిపాలన సంబంధ అధికారాల విభజన.
4. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు – రాష్ట్రపతి-ప్రధానమంత్రి, మంత్రి మండలి, గవర్నర్, ముఖ్యమంత్రి, మంత్రిమండలి – అధికారాలు, విధులు.
5. గ్రామీణ, పట్టాన ప్రాంతాల పాలన, ప్రత్యేకించి 73,74 రాజ్యాంగ సవరణల్లో ప్రస్తావించిన అంశాలు.
6. ఎన్నికల వ్యవస్థ : స్వేచ్చాయుత, నిష్పాక్ష ఎన్నికలు; ఎన్నికల అక్రమాలు, రాజకీయ పార్టీలు.
7. భారతదేశంలో న్యాయవ్యవస్థ – క్రియాశీల న్యాయవ్యవస్థ.
8. ఎ) షెడ్యుల్డు కులాలు, షెడ్యుల్డు తెగలు, బలహీన వర్గాలు, మహిళలు, అల్ప సంఖ్యాక వర్గాల సంరక్షణకు ప్రత్యేక నిబంధనలు.
   బి) జాతీయ షెడ్యుల్డు కులాల కమిషన్, జాతీయ షెడ్యుల్డు తెగల కమిషన్, జాతీయ బలహీన వర్గాల కమిషన్ ఆధ్వర్యంలో సంక్షేమ పరిరక్షణ యంత్రాంగాలు – అమలు అంశాలు.
9. భారత రాజ్యాంగం : నూతన సవాళ్ళు

*III. సామాజిక నిర్మితి, వివిధ అంశాలు, ప్రభుత్వ విధానాలు :*

1. భారతీయ సామాజిక నిర్మాణం : భారత సమాజ ముఖ్య లక్షణాలు, కులం, కుటుంబం, వివాహం రక్త సంబంధం, మతం, తెగలు, మహిళలు, మధ్య తరగతి – తెలంగాణ సమాజపు సామాజిక – సాంస్కృతిక లక్షణాలు.
2. సామాజిక అంశాలు : అసమానతలు, మనహాయింపు ధోరణులు, కులవాదం, మత, కుల వర్గావాదం, ప్రాంతీయ వాదం, మహిళలపై హింస, బాల కార్మికత, మానవుల అక్రమ రవాణ, వికలాంగులు, వయోవృద్ధులు.
3. సామాజిక ఉద్యమాలు : రైతాంగ ఉద్యమాలు, తెగల ఉద్యమాలు, బలహీన వర్గాల ఉద్యమాలు, దళిత ఉద్యమాలు, పర్యావరణ ఉద్యమాలు, మహిళా ఉద్యమాలు, ప్రాతీయ స్వయం ప్రతిపత్తి ఉద్యమాలు, పానవహక్కుల ఉద్యమాలు.
4. తెలంగాణ కు సంబంధించిన ప్రత్యేక సామాజిక అంశాలు : వెట్టి, జోగిని, దేవదాసీ వ్యవస్థ, బాల కార్మికత, బాలిక శిశువుల ఫ్లోరోసిస్, వలస, రైతాంగ సంక్షోభం, చేనేత కార్మికుల సంక్షోభం.
5. సాంఘిక విధానాలు – సంక్షేమ కార్యక్రమాలు : షెడ్యుల్డు కులాలు, షెడ్యుల్డు తెగలు, ఇతర బలహీన వర్గాలు, అల్ప సంఖ్యాక వర్గాలు, మహిళలు, కార్మికుఒలు, వికలాంగులు, బాలలు తదితర వర్గాలకు నిశ్చయాత్మక విధానాలు; ఉద్యోగాలు, పేదరిక నిర్మూలన కార్యక్రమాలు, గ్రామీణ-పట్టణ అభివృద్ధి కార్యక్రమాలు, స్త్రీ శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ తదితర సంక్షేమ కార్యక్రమాలు.

## <u>పేపర్ – III - ఆర్థిక వ్యవస్థ – అభివృద్ధి</u>

*I. భారత ఆర్థిక వ్యవస్థ : వివిధ అంశాలు, సవాళ్ళు :*

1. వృద్ధి – అభివృద్ధి : వృద్ధి – అభివృద్ధి భావనలు – వృద్ధి అభివృద్ధి మధ్య సంబంధం.
2. ఆర్థిక వృద్ధి చర్యలు : జాతీయ ఆదాయం – నిర్వచనం, జాతీయ ఆదాయం, భావనలు – గణించే పద్ధతులు నామ మాత్రపు ఆదాయం, వాస్తవ ఆదాయం.
3. పేదరికం – నిరుద్యోగం : పేదరికం భావనలు – ఆదాయం ఆధారంగా పేదరికం, ఆదాయేతర ఆధారాల పేదరికం, పేదరికం గణన ; నిరుద్యోగం – నిర్వచనం నిరుద్యోగం రకాలు.
4. భారత ఆర్థిక వ్యవస్థ లో ప్రణాళిక రచన : లక్ష్యాలు ; ప్రాధామ్యాలు, వ్యూహాలు, పంచవర్ష ప్రణాళికలు విజయాలు – 12 వ పంచవర్ష ప్రణాళిక, సమ్మిళిత వృద్ధి – నీతి ఆయోగ్.

*II. తెలంగాణ ఆర్థిక వ్యవస్థ – అభివృద్ధి :*

1. విభజనకు పూర్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ ఆర్థిక స్వరూపం (1956-2014)

నిర్లక్ష్య ధోరణులు – నీరు (బచావాత్ కమిటి), నిధులు (లలిత్, భార్గవ, వాంచు కమిటీలు), ఉద్యోగాలు (జై భారత్ కమిటి, గిర్ గ్లానీ కమిటీ) – తక్కువ అభివృద్ధి.

2. తెలంగాణలో భూ సంస్కరణలు : మధ్య వర్తుల వ్యవస్థ రద్దు – జమీందారీ, జాగీర్దారీ, ఇనాందారీ వ్యవస్థల రద్దు ; కౌలుదారు సంస్కరణలు ; భూ పరిమితి ; షెడ్యూల్డు ప్రాంతాల్లో భూ పరాయికరణ.

3. వ్యవసాయం – అనుబంధ రంగాలు : రాష్ట్ర స్థూల ఉత్పత్తి లో వ్యవసాయం – అనుబంధ రంగాల వాటా, భూ కమతాల విస్తరణ, వ్యవసాయంపై ఆధారపడడం, నీటి పారుదల – సాగునీటి వనరులు ; మెట్ట భూముల వ్యవసాయ సమస్యలు, వ్యవసాయ పరపతి.

4. పారిశ్రామిక, సేవల రంగాలు : పారిశ్రామిక అభివృద్ధి : పారిశ్రామిక రంగం నిర్మాణం, వృద్ధి – సూక్ష్మ స్థాయి, చిన్న తరహా, మధ్య తరహా పరిశ్రమల (ఎం ఎస్ ఎం ఇ) రంగం, పారిశ్రామిక మౌలిక సదుపాయాలు, తెలంగాణ పారిశ్రామిక విధానం, సేవల రంగం నిర్మాణం – వృద్ధి.

*III. అభివృద్ధి – మార్పులకు సంబంధించిన అంశాలు :*

1. అభివృద్ధి చలన శీలత : భారతదేశంలో ప్రాతీయ అసమానతలు – సాంఘిక అసమానతలు – కులం, తెగలు, లింగవివక్షత, మతం, వలసలు, పట్టణీకరణ.

2. అభివృద్ధి – నిరాశ్రయత : భూసేకరణ విధానం : నిర్వాసితుల పునరావాసం.

3. ఆర్థిక సంస్కరణలు : వృద్ధి, పేదరికం, అసమానతలు – సామాజిక అభివృద్ధి (విద్య-ఆరోగ్యం), సామాజిక పరివర్తన, సాంఘిక భద్రత.

4. సుస్థిర అభివృద్ధి : భావన, గణన, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు.

## పేపర్ – IV - తెలంగాణ ఉద్యమం – రాష్ట్ర ఆవిర్భావం

*I. తెలంగాణ భావన :*

1. చారిత్రక నిపథ్యం : హైదరాబాద్ సంస్థానంలో తెలంగాణ విలక్షణ సంస్కృతి ; తెలంగాణ భౌగోలిక, సంస్కృతిక, సాంఘిక, రాజకీయ, ఆర్థిక లక్షణాలు ; తెలంగాణ ప్రజలు – కులాలు, తెగలు, మతాలు, కళలు, చేతి వృత్తులు నైపుణ్యాలు, భాషా వికాసం, మాండలికాలు, జాతరలు, పండుగలు, తెలంగాణ లోని ప్రముఖ ప్రాంతాలు ; హైదరాబాద్ సంస్థానంలో పాలన – సాలర్ జంగ్ పరిపాలన సంస్కరణలు ; ముల్కీ-నాన్ ముల్కీ అంశాల ఆవిర్భావం, మీర్ ఉస్మాన్ ఆలీఖాన్ హయాంలో ఉద్యోగ, సివిల్ సర్వీసు నిబంధనలు

; ఏడోనిజాం 1919 వ సంవత్సరపు ఫర్మానా ; ముల్కీ నిర్వచనం – 1935 ముల్కీలీగ్ గా పేరొందిన నిజాం ప్రజల లీగ్ స్థాపన, దాని ప్రాధాన్యత ; 1948 లో హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్ లో విలీనం, మిలటరీ పాలన, వెల్లోడి పాలనలల్లో ఉద్యోగాల విధానాలు : ముల్కీ నిబంధనల ఉల్లంఘన – వాటి పర్యవసానాలు.

2. స్వతంత్ర భారతదేశంలో హైదరాబాద్ రాష్ట్రం : బూర్గుల రామకృష్ణారావు నేతృత్వంలో ప్రజా ప్రభుత్వ మంత్రి వర్గం ఏర్పాటు – 1952 ముల్కీ ఆందోళన, స్థానికులకు ఉద్యోగాల కోసం డిమాండ్, సిటీ కాలేజీ సంఘటన, దాని ప్రాధాన్యం – జస్టిస్ జగన్మోహన్ రెడ్డి కమిటీ నివేదిక, 1953 – తెలంగాణ రాష్ట్రం కోసం డిమాండ్ ప్రారంభ చర్చలు ; 1953 లో ఫజల్ అలీ నేతృత్వంలో రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ కమిషన్ (ఎస్ ఆర్ సి) ఆవిర్భావానికి కారణాలు – ఎస్ ఆర్ సి ప్రధాన అంశాలు – సిఫార్సులు – ఎస్ ఆర్ సి పై, చైనా రాష్ట్రాలపై డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అభిప్రాయాలు.

3. ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు (1956) : పెద్ద మనుషుల ఒప్పందం, అందులోని అంశాలు – సిఫార్సులు : తెలంగాణ ప్రంతీయ కమిటీ నిర్మాణం, విధులు, పనితీరు – తెలంగాణ సంరక్షణల ఉల్లంఘున, కోస్తాంధ్ర ప్రాంతం నుండి వలసలు, వాటి పర్యవసానాలు, 197౦ తరువాత వ్యవసాయం, నీటిపారుదల, విద్యుత్, విద్య, ఉద్యోగాలు, వైద్య-ఆరోగ్యం తదితర రంగాల్లో తెలంగాణ అభివృద్ధి స్వరూపం.

4. ఉద్యోగాలు – సర్వీస్ నిబంధనల ఉల్లంఘన : తెలంగాణ పోరాటం మూలాలు, కొత్తగూదెమ్ తదితర ప్రాంతాల్లో నిరసనలు ; రావీంద్రనాద్ ఆమరణ నిహారాన దీక్ష, ప్రత్యేక తెలంగాణ కోసం 1969 పోరాటం, జై తెలంగాణ ఉద్యమంలో మేధావులు, విద్యార్ధులు, ఉద్యోగుల పాత్ర.

5. తెలంగాణ ప్రజాసమితి ఆవిర్భావం – ఉద్యమగమనం : తెలంగాణ ఉద్యమ విస్తరణ, ప్రధాన ఘట్టాలు : నాయకు, ప్రముఖులు – అఖిల పక్ష ఒప్పందం – జి.వో.36 – తెలంగాణ ఉద్యమం అణచివేత – దాని పర్యవసానాలు – ఎనిమిది సూత్రాలు, ఐదు సూత్రాలు పథకాలు, వాటి పర్యవసానాలు.

## *II. సమీకరణ దశ (1971-199౦) :*

1. ముల్కీ నిబంధనలపై కోర్టు తీర్పులు – జై ఆంధ్ర ఉద్యమం, దాని పర్యవసానాలు – 1973ఆరు సూత్రాల పథకం – దానిలోని అంశాలు : ఆర్టికల్ 371-డి : రాష్ట్రపతి ఉత్తర్వుల ; 1975 జయభారత్ రెడ్డి సారధ్యంలోని అధికారుల కమిటీ నివేదిక – జి.వో.61౦ (1985) – దానిలోనే అంశాలు – ఉల్లంఘునలు, తెలంగాణ ఉద్యోగుల స్పందనలు, వినతులు.

2. నక్సలైట్ ఉద్యమం అవతరణ – విస్తరణ, కారణాలు, పర్యవసానాలు ; ఉత్తర తెలంగాణా జిగిత్యాల – సిరిసిల్లలలో భూస్వామ్య వ్యతిరేక పోరాటాలు రైతు కూలీ సంఘాలు, గిరిజన భూముల పరాయీకరణ – ఆదివాసీల తిరుగుబాటు – జల, జంగిల్, జమీన్.

3. 1980 దశకంలో ప్రాంతీయ పార్టీల అవతరణ – తెలంగాణ రాజకీయ, సాంఘిక-ఆర్థిక, సాంస్కృతిక స్వభావంలో మార్పులు, తెలుగుజాతి పేరుతో తెలంగాణ అస్తిత్వం అణచివేత ; తెలంగాణ లో హైదరాబాద్ ఇతర ప్రాంతాల్లో నూతన ఆర్థిక వ్యవస్థ విస్తరణ – స్థిరాస్తి రంగం (రియల్ ఎస్టేట్) కాంట్రాక్టులు, ఫైనాన్స్ కంపెనీలు, ఫిల్మ్, మీడియా, వినోద పరిశ్రమలు, కార్పొరేట్ విద్య, ఆస్పత్రులు, తదితరాల విస్తరణ – ఆదిపత్య సంస్కృతి – తెలంగాణ ఆత్మ గౌరవం, మాండలికం, భాష సంస్కృతులపై దాని ప్రభావం.
4. 1990 దశకంలో సరళీకరణ, ప్రైవేటీకరణ విధానాలు – వాటి పర్యవసానాలు ; రాజకీయ అధికారం, పరిపాలన, విద్య, ఉద్యోగాల్లో ప్రాంతీయ అసమానతలు – అసమతౌల్యాలు అవతరణ పెరుగుదల, వ్యవసాయ సంక్షోభం, తెలంగాణలో క్షీణించిన చేతివృత్తులు, తెలంగాణ సమాజం ఆర్థిక వ్యవస్థ పై వాటి ప్రభావం.
5. తెలంగాణ అస్తిత్వం కోసం తపన – మేధో మధనాలు, చర్చలు – రాజకీయ, సైద్ధాంతిక ప్రయత్నాలు, తెలంగాణ ప్రాంతీయ అసమానతలు, వివక్ష, అభివృద్ధి లో వెనుకబాటు తనం పై పెరిగిన ప్రజల అసహనం ;

*<u>III. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దిశగా :</u>*

1. వివక్షకు వ్యతిరేకంగా ప్రజాచైతన్యం, మేధో స్పందనలు – పౌర సంఘాలు ఆవిర్భావం : ప్రత్యేక తెలంగాణ గుర్తింపు భావనల వ్యక్తీకరణ, ప్రత్యేక తెలంగాణా అంశాలను లేవనెత్తిన మొదటి సంఘాలు-సంస్థలు ; తెలంగాణ ఇన్ఫర్మేషన్ ట్రస్టు – తెలంగాణ ఐక్య వేదిక, భువనగిరి సభ – తెలంగాణ జనసభ, తెలంగాణ మహాసభ – వరంగల్ ప్రకటన – తెలంగాణ విద్యార్థుల వేదిక తదితర సంస్థలు – తెలంగాణ అంశం లేవనెత్తడంలో కాంగ్రెస్, బిజెపి ల యత్నాలు ;
2. 2001 తెలంగాణ రాష్ట్ర సమితి స్థాపన, రాజకీయ పునర్ కీకారణ, 2004 లో ఎన్నికల పొత్తులు, తెలంగాణ ఉద్యమంలో తరువాత దశ – యుపిఎ లో తెలంగాణ రాష్ట్ర సమితి (టిఆర్ఎస్) – గిర్గ్లానీ కమిటి – తెలంగాణ ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ కమిటి – ప్రణబ్ ముఖర్జీ కమిటి – 2009 ఎన్నికలు – మైత్రులు – ఎన్నికల మానిఫెస్టో ల్లో తెలంగాణ – హైదరాబాద్ ఫ్రీ జోన్ కు వ్యతిరేకంగా పోరాటం – ప్రత్యేక రాష్ట్ర డిమాండ్ తో కె.చంద్రశేఖర్ రావు ఆమరణ నిరాహారదీక్ష – రాజకీయ ఐక్యకార్యాచరణ సమితి (ఐకాస) 2009 ఏర్పాటు.
3. రాజకీయ పార్టీల పాత్ర – టిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి, వామపక్షపార్టీలు, ఎంఐఎం లతో పాటు తెలంగాణ ప్రజాఫ్రంట్, తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్ తదితర పార్టీల పాత్ర – దళిత బహుజన సంఘాలు – క్రింది స్థాయిలో ఉద్యమ సంఘాలు, ఇతర ఐక్య కార్యాచరణ సమితులు – ప్రధాన నిరసనలు – తెలంగాణ కోసం ఆత్మ బలిదానాలు.
4. తెలంగాణ లో సాంస్కృతిక పునరుజ్జీవం – తెలంగాణ ఉద్యమంలో ఇతర ప్రతీకాత్మక భావనలు – సాహిత్యరూపాలు – ప్రదర్శన కళలు, ఇతర సాంస్కృతిక వ్యక్తీకరణలు – రచయితలు, కవులు,

గాయకులూ, మేధావులు, కళాకారులు, పాత్రికేయులు, విద్యార్థులు, ఉద్యోగులు న్యాయవాదులు, డాక్టర్లు, ప్రవాస భారతీయులు, మహిళలు, పౌరసమాజ బృందాలు, వ్యవస్థీకృత – అవ్యవస్థీకృతరంగ శామికులు, వివిధ కులాలు, జాతులు ఇతర సాంఘిక వర్గాలు ఆందోళనను ప్రజా ఉద్యమంగా మార్చడంలో నిర్వహించిన పాత్ర – ఉద్యమ తీవ్రరూపం, నిరసన రూపాలు, ప్రధాన ఘట్టాలు, సకల జనుల సమ్మె, సహాయ నిరాకరణ ఉద్యమం, మిలియన్ మార్చ్ తదితరాలు.

5. పార్లమెంటరీ ప్రక్రియ : తెలంగాణ పై యుపిఏ ప్రభుత్వ విధానం – అఖిల పక్ష సమావేశం – ఆంథోని కమిటీ – తెలంగాణ పై కేంద్ర హోం మంత్రి ప్రకటనలు – శ్రీ కృష్ణ కమిటి నివేదిక – దాని సిఫార్సులు, తెలంగాణ పై ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ పార్లమెంటరీ వ్యవహారాలూ, పార్లమెంట్ లో తెలంగాణ రాష్ట్ర ప్రకటన – ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్ వ్యవస్థీకరణ చట్టం, 2014 – ఎన్నికలు, తెలంగాణ రాష్ట్ర సమితి విజయం, తెలంగాణాలో తొలి ప్రభుత్వం.